# గ్రీటింగ్ కార్డ్

— మెడికో శ్యామ్

సీతాపతి లేక ఉమాపతి నడుస్తున్నాడు.

అతని పేరు సీతాపతా? ఉమాపతా?

ఏమో అతనికే గుర్తులేదు.

అదేమిటి అలా?

అదుగో చూడు. ఎవరో ఆపారు.

"హలో ఈశ్వర్రావుగారూ?"

"ఎవరూ? ఏందోయ్ నువ్వా? యీ గారేమిటి?"

"నేనే రామారావుని. ఎన్నిసార్లు పిల్చినా పలక్కపోతే చివరికి—"

"ఔనూ. నువ్వేం పేరుతో పిలిస్తే ఎలా పలికేది?! అలవాటు లేని పేరు." "అదేంట్రా అన్నేళ్ళు పక్క పక్క రూముల్లో గడిపాం. నన్ను గుర్తించినట్టే మొహంపెట్టావ్ అప్పుడే ఇదేమిటి?"

"ఔనోయ్. నా పేరు ఇప్పుడది కాదు."

"మరి—?"

అతను ఏదో చెప్పాడుగాని వినబడలేదు.

'పతి' అని మాత్రం' వినబడింది.

అందుకే సీతాపతో, ఉమాపతో అన్నాను.

పోనీ మళ్ళీ విందామంటే ఆ రామారావు ఎంతకీ 'పతీ-పతీ' — అంటాడేగాని ఏ పతో అనడు.

రామారావూ, పతీ నడుస్తున్నారు. రోడ్డుమీద ముందుకీ, జ్ఞాపకాలో కొన్నేళ్ళు వెనక్కీ.

పతి పిల్చాడు రమ్మని ఇంటికి రావు రాలేదు. విడిపోయారు.

సీతాపతి లేక ఉమాపతి నడుస్తూ ముందుకి నిలబడి పోయాడు ఓ గొప్ప ఆలోచనలో.

ఔను ఆ రోజుల్లో....

ఎలా వుండేవాడు?

ఇప్పటి పతికి అప్పటి పతి ఏమవుతాడు?

నాన్న.

నవ్వొచ్చింది.

ఎలా?

వైల్ ఈజ్ ది ఫాదర్ ఆఫ్ మేన్

తను పెద్ద హీరో కాదు. అలాగని జీరో కాదు.

తనూ, తన సంగతీ, సంగీతమూ ఏవో తనవి.

స్మార్ట్‌గా వుంటావనేవారు చాలామంది.

కాని ఎవరంటే ఏం లాభం?

అమ్మాయిలకి నువ్వంటే ఇష్టం్‌నోయ్ అనేవారు కొందరు.

ఏది నిజమో తెలీదు. యౌవనం కూడా ఒక రకమైన బాల్యమే ఒక విధంగా!

ఆ బ్లిస్ ఆ హాపీనెస్ మళ్ళీ రావు కదా?!

ఇప్పుడు తన కేమయింది?

అది వేరే విషయం.

ఇంటికి వచ్చేశాడు.

గుమ్మంలో నిలబడి చూస్తోంది సీతో లేక ఉమో.

ఔను యీ పతి ఎవరి పతి అయితే ఆ సతి.

ఇప్పుడు వీడు 'సీతా' అనో 'ఉమా' అనో 'తా' అనో 'మా' అనో అనక పోడు.

దొరక్కపోడు అనుకున్నా

వీడు అదేం లేకుండా, 'డార్లింగ్' అన్నాడు.

ఎంతసేపూ 'డార్లింగ్', 'స్వీట్ హార్ట్', లేకపోతే, సజనీ, రజనీ అంటాడేగాని 'పేరు' పెట్టి పిలవడు.

సర్లేగానిమ్మని చూస్తున్నా.

'ఇంతసేపయిందేమండీ' అంది సీత లేక ఉమ.

వాడు ఏదో అన్నాడు.

వినబడలేదు.

కాళ్ళు కడుక్కున్నాడు. కాఫీ తాగాడు. న్యూస్‌పేపర్ చూశాడు. వార్తలు విన్నాడు. శాస్త్రీయ సంగీతానికి తలూపాడు.. కాని ...

సీతాపతి లేక ఉమాపతి:

ఓసారి ఏమయింది?

ఆ రోజు ఇంకా తనకి గుర్తే.

పూర్తికాని పరిశోధకుల పరిశోధనలు ఎలా వుంటాయి?

వినబడని సంగీతం నేపరేమిటి.

అందని పోస్ట్ కార్డ్ మీద అడ్రసులో తను రాయడం మర్చిపోయిందేమిటి?

మనం ఎప్పుడో ఎక్కడో పారేసుకున్న వస్తువులిప్పుడు ఎక్కడ వుంటాయి? ఎలావుంటాయి?

ఆలోచనలకి అర్థం లేదనిపించింది.

కాని అందం వుంది.

ఆ కార్డ్ పోస్ట్ చేసిందెవరు? ఎవరో ఇప్పుడు తను ఎలానూ కనుక్కోలేడు. అయినా ఆ ఆలోచన విడనాడ లేక—

'పదండి భోజనానికి.'

లేచాడు.

ఏం వడిస్తోందో, ఏం భోంచేస్తున్నాడో ఏమిటో?

ఆవేళ న్యూ ఇయర్స్‌డే

హాస్టల్ మెట్లమీద పోస్ట్‌మాను కూర్చున్నాడు ఎప్పట్లా

న్యూఇయర్స్ డేలకీ పండగలకీ పోస్టుమాన్‌ల దగరకి వెళ్ళకూడదు

మనకి గ్రీటింగ్స్ పంపేపాటివాళ్ళు గాని మనం పంపేవారుగాని ఎవరున్నారు? అంత ఆత్మీయులు? ప్రేమికులు

నడచిపోతున్నాడు అప్పుడు ఏదో పేరు పెట్టి పిలిచాడు పోస్టుమాన్. అప్పటి తన పేరు

ఆ పేరు తనకిష్టంలేదు. ఎందుకు? ఏమో

కాని

ఇష్టంలేనివి చాలా వున్నాయి.

ఏవి మార్చడం?

ఎలా మార్చడం?

సరే ఏదో!

తన చేతిలో ఓ కవరుంచాడు.

చూడ్డానికి గ్రీటింగులా వుంది.

ఆశ్చర్యంలో ఆనందం. ఆనందంలో ఆశ్చర్యం.

మెట్లు గబగబ ఎక్కి, రూంలోకి వెళ్ళిపోయి ఓపెను చేశాడు.

బొమ్మ ఓ లాండ్ స్కేపు. ఓ బిల్డింగు. ఎర్రపూల చెట్లు. తనకి అలాటివి చూడగానే ఇంగ్లాండు గుర్తొస్తుంది. ఎందుకో?

లోపలేవో రాస్తున్నాడు.

"ఏమిటీ ... రాసేస్తున్నారు సరిగా భోంచేయకుండా?" సీత లేక ఉమ.

"ఔను రాణీ—

(ఈసారి మరో పిలుపు. ఏమిటి ప్రేమ లేక రొమాంటిక్ జీవితంలా నీది. అసలు పేరు చెప్పకుండా రాస్కెల్!)

"నీ కెవరైనా ఎప్పుడైనా గ్రీటింగ్ పంపారనుకో"

"అనుకోవడమేమిటి? పంపితే—?"

"ఎవరు? ఎప్పుడు?"

"ఎప్పుడైనా అన్నారుగా, మీరు పంపలేదూ? మన పెళ్ళయ్యాక చాలా సార్లు"

"అది కాదు."

ఏదో రాసుంది ఆ కార్డ్‌మీద.

యస్ .. ప్రాస్పరస్.. ఏదో— మరేదో—వదిలేసి –

అడుగున— విత్ లవ్ ఎండ్ అఫెక్షన్' అని వుంది.

వెంటనే సంతకం చూశాడు లేదు.

ఉత్సాహం నిండిన నిరుత్సాహం అంటే ఇదేనా? కాదు నిరుత్సాహకరమైన ఉత్సాహ!

సంతకం లేదు. ఓ డాష్ వుంది.


రాత చూశాడు పరిచయంలేదు. ఎన్నిసార్లు చూశాడు ఆ కార్డ్‌ని ఆరోజు.

ఎంత ఆలోచించాడు?

ఆలోచనలు దూరాన్ని, కాలాన్ని ఎలా అధిగమిస్తాయి?!

ఆ రోజులో అప్పటికింకా తనకి ఇలాటి లేఖ లింత అలవాటు లేకపోతే తెలీదు.

**కార్డుమీద పువ్వులు రకరకాలు. ఎర్రటివీ, పచ్చటివీ, పింక్‌వీ రకరకాలు. చిన్నవీ పెద్దవీ గుత్తులు గుత్తులుగా....లోపల 'ప్యార్ మొహబ్బత్'అని వుంది. తెలుగులో అడుగున నీ/మీ. అని వుంది. ఎంతసేపని ఆలోచించింది. అంతుచిక్కలేదు.**



"కలుపుకోండి పెరుగు. ఆలోచన లాపి అన్నం తినండి. చెప్పండి ఏమిటి గ్రీటింగ్సంటున్నారు. ఎవరు పంపారు ఎటుకాని వేళ ఇవాళ?"

"ఆహాఁ ఎవరూ పంపలేదు. నీకెవరైనా పంపాలనుకో అడుగున 'విత్ లవ్ ఎండ్ ఎఫెక్షన్' అని రాసి సంతకం లేకుండా నీకెలావుంటుంది? నువ్వేమనుకుంటావ్?"

సీత లే: ఉమ:

గ్రీటింగ్సా? ఎవరన్నానా? ఏమనుకుంటాను? ఆవేళ.... అప్పటికి తనింకా నీరజే పూర్తిగా కలేది కాదు. వోణీలు వదిలి చీరెల్లోకి మారినా చీటికీ మాటికీ వోణీలే తొడిగేసేది - అలవాటు ప్రకారం అమ్మ అరవడం.

ఔను ఆరోజుల్లో మొదటిసారి తనకి ..

ప్రేమలేఖ ..

కాదు. అలాంటివి ఓ రెండో మూడో వచ్చాయి. అప్పటికే హైస్కూలు వదిలి కాలేజీలో అడుగు పెట్టింది

ప్రేమలేఖ ఉత్సాహాన్నీ, ఉల్లాసాన్నీ భయాన్నీ కూడా కలగజేసేది. అది రాసినవాడి సంతకం చూడగానే చిరాకు కూడా వేసేది.

అసలా వచ్చిన మూడుత్తరాల్లో ఆ రెండు రాజారావువే గాని అప్పు డెక్కడున్నాడో?

రోజూ వెనకాలే నడిచేవాడు అతనికి—కొత్తగావుందలా అనడం— ఆరోజుల్లో వాడనేది. వాడి భయం లేదు బిడియంలేదు ఏదో ఒకటి మాట్లాడుతూ వుండేవాడు వెనకాల

మొహమాటానికి ఎప్పుడన్నా మాట్లాడినా ఒళ్ళు చిటపటగా వుండేది

మరోటి సురేవడో రాసాడు.

సంతకం చూశాక ఎప్పుడూ విసుగానే వుండేది కానీ సంతకం లేకపోతే—?

ఆరోజు అమ్మ వద్దంటున్నా తలంటింది. జడ వదులుగా వేసుకుని గుమ్మంలో నిలబడింది తను. ఒకవిధంగా అదీ అదృష్టమే. ఆ కవరు తన చేతిలోనే పడింది—

భోజనం అయిపోయి నట్టుంది ఆయన లేచి వెళ్ళిపోతున్నారు.

పేము కుర్చీలో వాలి పేపరు చూస్తున్నారు ఏమిటో మగవాళ్ళు చూసిన పేపరునే పదేపదే చూస్తారు -ఆడవాళ్ళు చదివిన పత్రికనే పదేపదే చదివినట్టు. ఔను చూడక ఏం చేస్తారు. ఎవరు—? నవ్వొచ్చింది—

ఆ కవరు విప్పింది లోపలో కార్డుంది. గ్రీటింగ్ కార్డ్ ఎవరు పంపింది చెప్మా? అన్నయ్యోగా? అనుకుంది.

కానట్టుంది. అన్నయ్య సెలక్షను లా లేదు

కారుమీద పువ్వులు రకరకాలు. ఎర్రటివీ, పచ్చటివీ పింక్‌వీ రకరకాలు. చిన్నవీ పెద్దవీ గుత్తులు గుత్తులుగా

లోపల 'ప్యార్ మొహబ్బత్' అని వుంది తెలుగులో అడుగున నీ/మీ—అని వుంది.

ఎంతసేపని ఆలోచించింది ఎవరో అంతుచిక్కలేదు. రాత గుర్తు తెలీడంలేదు.

ముందు క్యూరియస్‌గా మొదలైంది. కోపం తెప్పించింది రాను రాను.

ఆరోజుల్లో తనకి తనమీద నమ్మకం వుండేది. ఇవాళ లేదని కాదు—!

తనంతటి బ్యూటీకి — బ్యూటీ కాబట్టే పంపాడు— పంపి మళ్ళీ పేరే కుండా ఇదేమిటి?

ముందు రాజారావనుకుంది

తరువాత కాదనుకుంది. సుజాత కూడా అదేవుంది.

వాడే అయితే డైరెక్టుగా ఇచ్చేవాడు. ఇచ్చి పది నిముషాలన్నా మాట్లాడేవాడు వాడు లేడు. తను చిరాకు పడుతూ మొహమాట పడుతూ కాఫీ ఇచ్చేది.

అమ్మ కాఫీ ఇవ్వమన్నట్టే ఇచ్చి— వాడిముందు - వెనకాల దీవించేది.

వాడు కాదు.

మరి ఎవరు వీడు—?

కొంపదీసి అమ్మాయిలెవరన్నా— ఆ వసంతవచ్చిలాంటి తెలివితేటలే, ఓసారి సుజాతకి ప్రేమలేఖ రాసింది.

నేనూ,సుజాతా ఎంత నిలదీశాం? రాదని తేలింది.

తనలాంటి అమ్మాయిని ఇంత ఆలోచింప చేసిన వాడిమీద పిచ్చి మండింది. కనిపిస్తే తిందామనిపించింది

ఔను అప్పటికి తనకింకా సంతకం లేని లేఖలు కలిగించే కష్టం — కష్టమా?—సుఖమా?—అది తెలీదు.

ఇప్పటికే తనెక్కడో దాచింది కవరు.

అది ఇష్టమా అయిష్టమా? ఏమో తేలడం లేదు.

పక్కపాడి పట్టుకుని ముందు గదిలోకి వెళ్ళింది. పేపరుతోటి

[illegible]
[illegible]
...తరువాత ...రికొన్నాళ్ళకి ఉద్యమ ప్రవేశించారు. తన జీవితం లోకి మెల్లగా శ్రావకాల పొరల్లోకి వెళ్ళిపోయింది ఆకధ.

నవ్వుకుంటూ, "సఖీ" అన్నా డాయన

"సఖీ ఏమిటి? ప్రేయసులూ, సఖులూ?"

(పిలవేసనిపించింది నాకూనూ. సఖియకో పేరు పెడ్తున్నాడు వీడు)

"అదేమిటి సఖీ అలా అంటావ్ ప్రేమించి పెళ్ళిచేసుకున్న నిన్ను సఖీ అనరాదా?"

"ప్రేమించి పెళ్ళేమిటి? పెళ్ళాడేకేగా మీ ప్రేమన్నా ఏమన్నా?

(అమ్మ. ఆడది గొప్ప కిలాడీరా అనుకుంది ఆకాశం. నక్షత్రాలూ వాళ్ళ ఇంటిగోడ గోడమీది మేడ. మేడమీది-)

"ప్రేమించి పెళ్ళాడిననేమి? పెళ్ళాడి ప్రేమించిననేమి? నాకున్నది నీమీది ప్రేమేకదా?"

"కాదు. ప్రేమించి పెళ్ళాడితే అదిపెళ్ళితోసరి. పెళ్ళాడి ప్రేమిస్తే అది జీవితాంతం వుంటుంది. ఏమం దురు ప్రాణసఖా ?"

('ఈవిడకీ అంటిందా ఈజబ్బు? ఇంకానయం భో భో అర్యపుత్రా అనలేదు' అనుకుంది మేడమీది వల్లె పిల్లి.)

"ప్రియతమా! నీవు నా ప్రశ్నకి సమధానం చెప్పలేదు."

"ఏ ప్రశ్నకి పతీ ?"

"తప్పు. భార్య భర్తని పేరుతో పిలవరాదు. పాపము."

"అటులయిన ఏప్రశ్నకి పతి దేవా ?"

('వెధవనాప్పుడు డైరెక్టుగా మాట్లాడకూడదూ.'

ఈసారి గోడమీది నిలువుటదా నికి కూడా వినుగొచ్చింది.

ఔను. నాఏజెంట్లుఇవన్నీ. ఎక్కడ పెడితే అక్కడ వున్నాయి. వీటి కిన్ఫర్మేషన్ రాకపోతే నాకేంపంపు తారు? నేనేం రాస్తాను ?)

"అదే. గ్రీటింగ్సు—సంతకం—లేకుండా—"

('మరీఅంత టెలిగ్రాం లాంగ్వేజి వద్దోయ్' అంది గోడ గడియారం అరగంటకొట్టి.)

"వెచ్చటి వెన్నెల రాత్రులని అనవసరమైన విషయాల్తో ఎందు కండీ— మీరీ కధలు రాయడం కాదుగానీ, ప్రతీదానికి ఇన్ఫర్మే షనూ, సేకరణ అబ్బబ్బ చస్తున్నాం అనుకోండి."

వాతావరణం మారిపోబోతోంది క్షణంలో.

('అమ్మ, ఆడది ఎంత కిలాడీరా రికరెన్సిచ్చాయి ఆకాశం, నక్షత్రాలు వాళ్ళ ఇంటిగోడ, గోడమీది మేడ, మేడమీది....)

"అదిసరే. నేనసవల్సినవి నువ్వంటున్నావ్ అన్నరు చెప్పు సుందరీ."

"సుందరీ అనిమాత్రం అనకండి ఎదురింటి సుందరి కనిపించి కడు పులోంచీ తిప్పుతుంది."

"మరి చెప్పు"

"ఏవుంది. ఒళ్ళు మండుతుంది పేరు రాయని వాళ్ళంటే, అందులో వాడు మగాడంటే ఒళ్లమండుతుంది. ప్రేమలేఖకి అడుగున పేరు రాయని—"

"నా సంగతి సరే. మీ కెలా వుంటుంది. ఏమని రాస్తారు మీ కధలో ...?"

"అబ్బెబ్బే కధేంలేదు. వూరికే అడిగాను. నాకూ అంతే. నిజమే నువ్వు చెప్పింది"

అగేంటి ఆయన అలా పెట్టాడు మొహం. తను అలా అన్నదిగాని సరే. మరేమంటుంది? ఇషమేనని పెట్టెలో ఎవడో పంపింది ఇప్పటి దాకా దాచుకున్నాను రెమినిసెన్సుగా అంటుందా? కవులయినా, రచయిత లైనా సెన్సుండదు. అన్ని ఆలోచ నలూ చెప్పగలరా ఎవరయినా? తను తనకిష్టవుండదు అన్నాక తనే మనగలదు. ఏరహస్యాలు విప్ప గలదు?

రచయిత :

అంతే తరువాత కధ చెప్ప నన్నాయి గది తలుపులూ. కిటికీ తలుపులూ.

అనవసరమనీ సెన్సారనీకూడా అన్నాయి.

అంతగా అవసరమైతే గదితలు పులూ. కిటికీ తలుపులూ కమ్మ న్నాయి నన్ను.

'అన్ని తలుపులకూ ఆ అదృ ష్టమా?' అంది పడగ్గది పక్కగది.

అంతే మా ఏజెంట్లు పంపిన ఇన్ఫర్మేషన్,

ఆకాశం అరిచింది

నక్షత్రాలు గొంతుక చించు కున్నాయి.

గాలి వీచింది

అలలు లేచాయి.

విశాఖపట్నం ఇక్కడికి చాలా దూరమయినా కష్టపడి అరిచాయి.

—పాపం వాతావరణం గందర గోళం అయింది నిజాన్ని వివరించ డానికి

పాపం - వాటికి నోరు లేదు హృదయం వున్నా

వాటి హృదయ ఘోష ఇదీ

"మనుషులు చిన్నచిన్నవి అను



లవ్‌లెటర్

"నేను ... న్ని లవ్‌లెటర్లు ఇచ్చినా ఎంచక్కా తీసుకుంటుంది సీత" గర్వంగా చెప్పాడు రావ్.

"నువ్వేకాదు ఎవరిచ్చినా తీసుకుంటుంది. వాళ్లనాన్న పాత పేపర్లు అమ్ముతుంటాడ్లే!" అన్నాడు గోపి

ఎస్. గోపాలకృష్ణన్
(సికింద్రాబాదు)

కునే విషయాలు ఒక్కొక్కప్పుడు గొప్ప మిస్సింగులకి కారణాలవు తాయి. కాకపోతే అరవై పైసలో, రూపాయో, రెండో ఎంతో కొంత ఖరీదు చేసే పలచని ఆ కాగితం ముక్క ... తలుపులా అడ్డు పడ్తుందా ఆ ప్రేమైక జంట మూగ ప్రేమకి?!"

"ఇప్పుడు వాళ్ళ ప్రేమ కేం వచ్చింది?" అన్నాను.

"ఇప్పుడు వాళ్ళ ప్రేమకి కాదు. పెళ్ళికి ముందు కూడా—ఆరోజుల్లో కూడా—వారికి ఒకరంటే ఒకరికి మక్కువ అని తెలిసే—

పతికి గ్రీటింగ్ పంపింది సీతే లేక ఉమేఅని పతికీ—సీతలేక ఉమకి గ్రీటింగ్ పంపింది పతేననీ సీతలేక ఉమకీ తెలిసే—

ఆ-ఆనందం—?

ఆ అనురాగం—?

నిజమే. ఒక్కొక్కప్పుడు మను షులు చిన్నచిన్న విషయాలవల్లే గొప్పగొప్ప ఆనందాలి, అనుభ వాల్ని మిస్సవుతారు. అది చూసిన ప్రకృతి ఏమనుకుంటుందో—?

సిగ్గేసింది మానవుల అల్పత్వానికి.

"సరే. ఇన్ని విన్నారుగదా ఏజెంటూ మరి మన కధానాయకి పేరు సీతా? ఉమా?"

ట్రాన్స్మిషన్ లేదు—

అందుకే సీత లేక ఉమ అని వ్రంచేశాను

(ఓపిగా—కొని కవరులో వుంచి అడ్రసు రాసి సంతకం లేకుండా నాకీమధ్య గ్రీటింగ్‌పంపిన అదృశ్య వ్యక్తికి.—మెడికోశ్యామ్) ❋




త్వరలో
వస్తోంది!
ఆంధ్రభూమి
సచిత్ర
మాసపత్రిక
ఏజెంట్లు
త్వరపడండి